ఇందిరా మహిళ శక్తిని సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు

అడవిదేవులపల్లి, జూలై 24: ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే సహకారాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మండల మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరంతర పొదుపు–నిరంతర అప్పు చెల్లింపు –క్రమం తప్పని సమావేశాల నిర్వహణ ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించ గల్గుతారని అన్నారు. డీఆర్‌డీఏ నాగిరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం ద్వారా జిల్లాలో 13 రకాల కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. అలాగే పీహెచ్‌సీని సందర్శించి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఆర్‌డీఏ అదనపు పీడీ శారద, ఎంపీడీఓ కరుణాకర్‌రావు, ఏపీ ఎం శేషయ్య, విజయకుమారి, మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేజీబీవీకి ప్రహరీ నిర్మించాలని వినతి

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పూర్ణచందర్‌రావుకు ఆయన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదానాయక్ ఉన్నారు.

రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం కాదు

● డీఏఓ శ్రవణ్‌కుమార్

సమావేశంలో పాల్గొన్న డీఏఓ శ్రవణ్‌కుమార్

దామరచర్ల, జూలై 24: ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని డీఏఓ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో బుధవారం ఏర్పాటు చేసిన రుణమాఫీపై అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకొన్న రూ. 2 లక్షల వరకు రుణమాఫీని చేసేందుకు సిద్ధం చేసిందన్నారు. 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ 9 వరకు తీసుకున్న వ్యవసాయ రుణాలకు మాఫీ వర్తిస్తుందన్నారు. మాఫీ అయిన రైతులు బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలను రెన్యువల్ చేసుకోవాలన్నారు. దీనితో పాటుగా కొత్తగా పాసుపుస్తకాలు వచ్చిన 18 నుంచి 59 ఏండ్లు లోపు రైతులు ఆగస్టు, 2024 వరకు బీమా కోసం ఏఈఓల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులకు సరిపోను యూరియా అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ కల్యాణచక్రవర్తి, ఏఈఓలు పార్వతి, రమేశ్, నాగమణి తదితరులున్నారు.

పాఠశాలల్లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

● డీఈఓ భిక్షపతి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి

అదనపు తరగతుల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఈఓ భిక్షపతి

కొండమల్లేపల్లి, జూలై 24 : పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఈఓ భిక్షపతి అన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని పాఠశాలకు ప్రత్యేక అధికారిగా జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డిని నియమించడంతో బుధవారం వారు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతులు, మూత్ర శాలలను,పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోనే అత్యధిక విద్యార్థులు కలిగి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందజేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీఓ రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, హెచ్‌ఎంరమావత్ నాగేశ్వర్ రావు, వైద్యాధికారి ఉషారాణి, ధూదిపాల శ్రీధర్‌రెడ్డి, డీఈ జీవన్‌సింగ్, మంగ్యానాయక్, రమావత్ రమేశ్‌బాబు, పాల్గొన్నారు.

నీటిని తరలిస్తున్న పట్టించుకోకపోవడం దురదృష్టకరం : సీపీఐ

మిర్యాలగూడ, జూలై 24: నాగార్జునసాగర్ ఎడమకాల్వ ద్వారా తాగునీటి సాకుతో అక్రమంగా ఖమ్మం జిల్లా పాలేరుకు తరలిస్తున్న జిల్లా మంత్రులు పట్టించుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం ఆయన సాగర్ ఎడమకాల్వను పరిశీలించి మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకర్గ వ్యాప్తంగా చెరువులు ఎండిపోయి నప్పటికీ నల్లగొండ జిల్లా మంత్రులు స్పందించకుండా అధికారులను తూముల వద్ద కాపలా పెట్టి మరీ జిల్లా రైతుల నోట్లో మట్టి కొట్టి ఖమ్మం జిల్లాకు నీటిని తరలించుకెళ్తున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమన్నారు.

కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు వల్లంపట్ల వెంకన్న ఉన్నారు.

గోవులను తరలిస్తున్న డీసీఎం పట్టివేత

కొండమల్లేపల్లి, మే 24 : గోవులను తరలిస్తున్న డీసీఎంను మండలకేంద్రంలో బుధవారం పోలీసులు పట్టుకున్నారు. స్థానిక చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఏలూరు నుంచి హైదరాబాద్‌లోని తుక్కుగూడకు డీసీఎంలో తరలిస్తున్న 70 ఆవులను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డీసీఎం యజమాని సంతోష్‌పై కేసు నమోదు చేశారు. డీసీఎంలోని ఆవులను వేరే వాహనంలో చండూరులోని యుగ తులసీ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

మనస్తాపానికి గురై యువతి ఆత్మహత్య

మద్దిరాల, జూలై 24 : మండలంలోని కుక్కుడం గ్రామంలో మార్కులు తక్కువగా వచ్చాయని యువతి ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ మధు తెలిపిన వివరాల ప్రకారం.. కుక్కడం గ్రామానికి చెందిన బింగి సోమయ్య కుమార్తె అక్షిత (20) సూర్యాపేటలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నది. ఫస్ట్ సెమిస్టర్ ఫలితాల్లో మార్కులు తక్కువగా రావడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఈనెల 15న ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి 25 పారాసిటమోల్ మాత్రలు మింగింది. స్పృహ కోల్పోయిన అక్షితను తండ్రి గమనించి సూర్యాపేటలోని దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీసీరోడ్డు వేయాలని బురదలో నాట్లు వేసి నిరసన

తిరుమలగిరి, జూలై 24 : మండలంలోని తొండ గ్రామంలో ప్రధాన రహదారి వర్షాలకు బురదగా మారి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, సీసీ రోడ్డు వేయాలని కోరుతూ బుధవారం బురదలో నాట్లు వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బి.రవి, బి,సురేశ్, జయమ్మ, వెంకటయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, UDARI SUNANDA Aliyas MACHA SUNANDA, W/o. Srinivas Macha, R/o. H.No. 3-40/18, Vankamamidi (V), Pochampally (M), Yadadri Bhuvanagiri (D), T.S. Before My Marriage Name Called as UDARI SUNANDA. After My Marriage My Surname Changed as MACHA SUNANDA. I want My Name Change SSC Certificate as UOODARI SUNANDA.

NT-326298

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | భోంగీర్ : 9182777190 | రామన్నపేట : 9182777638



కోదాడలో మొక్క నాటుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

సూర్యాపేటటౌన్, జూలై 24 మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పుట్టినరోజును బుధవారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి, దవాఖానలు, అనాథాశ్రమాల్లో పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల అన్నదానాలు చేసి మొక్కలు నాటారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కేటీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ జనరల్ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి ప్రకాశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, కౌన్సిలర్లు నిమ్మల స్రవంతి, మడిపల్లి విక్రమ్, వెంపటి సురేశ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు ఉప్పల ఆనంద్, షకీల్, జీవన్‌రెడ్డి, ఆకుల లవకశ, వల్దాస్ జాని, పూర్ణశశికాంత్ పాల్గొన్నారు.

● కోదాడ : పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కుక్కడపు బాబు, మాజీ ఎంపీపీ చింతా కవితారాధారెడ్డి, మైనార్టీ కార్మిక విభాగం నాయకుడు షేక్ నయీమ్, మామిడి రామారావు, చింతల నాగేశ్వర్‌రావు, కర్ల సుందర్‌బాబు, ముత్తవరపు రమేశ్, సాధిక్, సైదులు పాల్గొన్నారు.

● మఠంపల్లి : మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ జడ్పీటీసీ జగన్‌నాయక్, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, పఠాన్ హఫీజ్‌ఖాన్, బద్రంరాజు రామారావు పాల్గొన్నారు.

● నేరేడుచర్ల : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి సైదులు, ఎల్లబోయిన లింగయ్య, 6వ వార్డు కౌన్సిలర్ తాళ్లూరి సాయి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ పీఏసీఎస్ చైర్మన్ అనంతు శ్రీను, నాయకులున్నారు.

● గరిడేపల్లి : మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, నాయకులు సైదులు, మాశెట్టి శ్రీహరి, మన్సూర్ అలీ, బాణోతు వెంకటేశ్వర్లు, వీరాస్వామి, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ కడప ఇసాక్, పిడమర్తి అంజి, కడియం వెంకట్‌రెడ్డి, గరిడేపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రధాని సైదులు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్ : పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకులు కేఎల్ఎన్‌రెడ్డి, బీఆర్ఎస్‌కేవీ నియోజవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ నాయకులు పాల్గొన్నారు.

● పాలకవీడు : మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి, పీఎస్‌సీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు పసుపులేటి సైదులు, మంద నాగయ్య, రామారావు, సతీశ్, అలీ, అశోక్‌నాయక్, సైదిరెడ్డి, రాంబాబు, సిద్దు, రాజు, జాని పాల్గొన్నారు.

● మోతె : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, నాయకులు నూకల శ్రీనివాస్‌రెడ్డి, మిక్కిలినేని సతీశ్, మాజీ సర్పంచ్ గుండాల గంగులు, నకిరేకంటి మల్లయ్య, జిల్లపల్లి ముత్తయ్య, నారాయణరావు, బాణోతు వెంకన్న, చలమర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

● కోదాడ రూరల్ : పట్టణ పరిధిలోని కొమరబండ పాఠశాల విద్యార్థులకు బీఆర్ఎస్ నాయకులు మామిడి రామారావు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పైడిమర్రి వెంకటేశ్వర్లు, చాటు మురళి, ఎస్‌కే నాగులు, వీరబాబు, సీతయ్య పాల్గొన్నారు.

● నడిగూడెం: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, కార్యదర్శి కాసాని సతీశ్, సీనియర్ నాయకులు అనంతుల ఆంజనేయులు, మేకల వీరబాబు, బొల్లం శ్రీనివాస్, షేక్ గౌస్‌మియ, మౌలానా, దున్నా ప్రవీణ్, రఫీ, బడుగుల వెంకటేశ్, కన్నెబోయిన మురళి పాల్గొన్నారు.

పాలకవీడు : గుడుగుంట్లపాలెంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు

మోతె : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

కోదాడ రూరల్ : కొమరబండలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

నడిగూడెంలో..

చిలుకూరులో..

చింతలపాలెంలో..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ జులై 24 : విద్యుత్ లైన్ల మరమ్మతు నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్న అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు భాగ్యనగర్, వెంకటరమణకాలనీ, మారుతినగర్, సాయినందనకాలనీ, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

లారీ అసోసియేషన్ పదవులకు రాజీనామా

చిట్యాల. జూలై 24 : చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఎస్‌కే.అక్రమ్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, వినోద్, ఆర్.మల్లారెడ్డి, ఊషయ్య, ఎన్.మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తమ పదవులకు రాజీనామా చేస్తునట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లారీ లోడింగ్ సమస్యలను కార్యవర్గంలోని పెద్దలను పట్టించుకోక పోవడంతో పాటు ఓనర్స్‌ను దూషించడంతో మనస్తాపం చెంది రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

నీలగిరి, జూలై 24: నల్లగొండ మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి అధికారులు, సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

శాకాంబరిగా సరస్వతి అమ్మవారు

మిర్యాలగూడ, జూలై 24: మండలంలోని అవంతీపురం సరస్వతి దేవాలయంలో బుధవారం అమ్మవారు శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆల య కమిటీ చైర్మన్ త్రిపురనేని శరత్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో అమ్మవారిని కూరగాయలతో అలంకరించి పల్లకితో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రామకోటేశ్వర్‌రావు, సత్యనారాయణ, జయశంకర్, రాంప్రసాద్, రామ్మూర్తి, ఆలయ పూజా రులు పరుశురాం, రాధాకృష్ణమాచార్యు లు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

కట్టంగూర్, జూలై 24 : మండలంలోని మునుకుంట్ల గ్రామానికి చెందిన ఊట్కూరి పాపయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బుధవారం పాపయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి కుటుంబ స భ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, నాయకులు ఉన్నారు.

పంచాయతీ రికార్డుల స్వాధీనం

త్రిపురారం, జూలై 24: మండలంలోని దుగ్గెపల్లి, కంపసాగర్ గ్రామాలకు సంబంధించి నిధుల దుర్వినియోగంపై కొన్ని రోజుల క్రితం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆయన ఆదేశాల మేరకు దుగ్గెపల్లి, కంపసాగర్ పంచాయతీ రికార్డులను స్వా ధీనం చేసుకున్నట్లు డీఎల్‌పీఓ రాఘవరావు తెలిపారు. అన్ని పరిశీలించిన తరువాత వివరాలు వెల్లడిస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట ఎంపీ ఓ కోడి రెక్క రాజేంద్రకుమార్ ఉన్నారు.

జంగమ్మ సేవలు మరువలేనివి : సీపీఎం

చిట్యాల, జూలై 24 : కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిలబడిన ఆవుల జంగమ్మ సేవలు మరువలేనివని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని సుంకనపల్లి మాజీ సర్పంచ్ ఆవుల జంగమ్మ మృతదేహంపై బుధవారం ఎర్రజెండా కప్పి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిట్ట నగేశ్ ఉన్నారు.

రాచకాల్వ పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

● నీటిపారుదల శాఖ డీఈ సత్యనారాయణ

తుర్కపల్లి వద్ద ఫీడర్ చానల్‌ను పరిశీలిస్తున్న డీఈ

శాలిగౌరారం, జూలై 24 : విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకాల్వ నీటి ప్రవాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ డీఈ సత్యనారాయణ అన్నారు. శాలిగౌరారం ప్రాజెక్టు లోకి నీరు వచ్చే ప్రాంతమైన తుర్కపల్లి వద్దనున్న ఫీడర్ చానల్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీడర్ చానల్‌కు షట్టర్లు శిథిలావస్థలోకి చేరడం వల్ల నీరంతా వృథాగా మూసీలోకి వెళ్తుందన్నారు. ఈ విషయమై తమ పై అధికారులకు నివేదికను అందజేసి షట్టర్లను అమర్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. డీఈ వెంట ఏఈ రాములు, రైతు సంఘం మండల ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి, రైతులు పడాల రమేశ్, గూని వెంకటయ్య, చంద్రశేఖర్, పెంబెళ్ల శ్రీను, లోడంగి మహేశ్ ఉన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ

మునుగోడు, జూలై 24 : మండలంలోని కచాలపురం గ్రామానికి చెందిన 30 మంది మహిళలకు బుధవారం ఫాదర్ అలెగ్జాండర్ ఫసల్ సబ్సిడీ కింద కుట్టు మిషన్లు పంపిణీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రోత్సహంలో భాగంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురజ అరుణ,రామచంద్రంగౌడ్, ఎలిజబెత్, సబిత, వాణి, ప్రమీల, వసంత,స్వప్న పాల్గొన్నారు.

ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలి : బీఎస్పీ

కట్టంగూర్, జూలై 24 : మౌలిక వసతులు లేని ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర నా యకులు కత్తుల కాన్షీరాం మాట్లాడుతూ ఇటుకల బట్టీల వద్ద యజమాని కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో ఒడిశాకు చెందిన కార్మికుడు పాముకాటుకు మృతిచెందాడని పేర్కొన్నారు. మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.15లక్షల నష్ట పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ముస్కు రవీందర్ ఉన్నారు.

కిట్స్‌లో టాస్క్ శిక్షణ తరగతులు

టాస్క్ శిక్షణ తరగతులో పాల్గొన్న బీటెక్ విద్యార్థులు

కోదాడటౌన్, జూలై 24 : పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో బీటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశాలపై అవగాహన కలిగించినట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో శిక్షణ నిపుణుడు సతీశ్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ పోతుగంటి నాగేశ్వర్‌రావు, సీహెచ్ నాగార్జున రావు, కృష్ణారావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో త్రివేణి డిగ్రీ కళాశాల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

కోదాడ టౌన్, జూలై 24 : ఎంజీయూ మంగళవారం ప్రకటించిన సెమిస్టర్ ఫలితాల్లో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఆర్.భాగ్యలక్ష్మి రెండో సెమిస్టర్‌లో 10/10 జీపీఏ సాధించగా నాలుగో సెమిస్టర్‌లో ఎండీ దానిశ్ ఉజ్మా 9.88, ఆరో సెమిస్టర్‌లో దొంగరి స్వస్తిత 9.52, కొండా ప్రసన్న 9.48 జీపీఏ గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా త్రివేణి డిగ్రీ విద్యా సంస్థల చైర్మన్ బాణాల వసంతవెంకట్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వెంకటయ్య కుటుంబానికి రాజీవ్ సాగర్ పరామర్శ

వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్

నేరేడుచర్ల, జూలై 24 : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు ఏసు మల్ల వెంకటయ్య ఇటీవల మృతి చెందగా బుధవారం ఆయన కుటుంబాన్ని మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ పరామర్శించారు. ఆయన వెంట నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులున్నారు.

ఇద్దరు మంత్రులున్నా..రైతన్నకు ఒరిగింది శూన్యం : బీఆర్ఎస్

నేరేడుచర్ల, జూలై 24 : ఉమ్మడి జిల్లాలో ఇద్దరు మంత్రులున్నా రైతన్నలకు ఒరిగిందేమీ లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు అన్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రాపోలు నవీన్, నాయకులు హుస్సేన్, శ్రీనివాస్, రాములు, పిచ్చిరెడ్డి, ఇంజమూరి శ్రీను, రవీందర్, సుదర్శన్, భరత్ ఉన్నారు.

పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి : పాండునాయక్

మేళ్లచెర్వు, జూలై 24 : పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలివ్వాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ నెల 30, 31 తే